www.prajasakti.com

ప్రజాశక్తి

సోమవారం 2 జనవరి 2023 5 కాకినాడ

3న నగరంలో నీటి సరఫరా బంద్

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కాకినాడ నగర్ పాలకసంస్థ పరిధిలో 8వ డివిజన్ పెద్దిరెడ్డి వారి వీధి, భాస్కర్ నగర్ రిజర్వాయర్ 600 ఎంఎంఆర్‌సిసి పైప్ లైన్ లీకేజ్ కారణంగా మరమ్మతుల నిమిత్తం 3వ తేదీన మంచినీటి సరఫరా నిలిపివేయనున్నట్టు ఎఇ సత్యకుమారి తెలిపారు. నగరంలోని 3,4,6,7,8,9 వార్డుల్లో నీటి సరఫరాను నిలిపేయనున్నట్టు తెలిపారు. ప్రజలు దీన్ని గమనించి ముందస్తుగా మంచి నీటిని నిలువ చేసుకోవాలని సూచించారు. మంచినీరు అవసరమైతే ట్యాంకర్ల ద్వారా సరఫరా చేసేలా చర్యలు తీసుకున్నామన్నారు. అవసరమైన వారు 9676770461, 9848471415 నెంబర్లను సంప్రదించాలని తెలిపారు. ఈ మార్పును నగర ప్రజలు గమనించి సహరించాలని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు.

'వ్యయ' సాయం

- సాగులో పెరిగిన ఇంధన భారం
- రబీ పెట్టుబడికి కొత్త అప్పులు
- రైతులకు తప్పని కష్టాలు

పిఠాపురం మండలం రాపర్తి లో రబీ పనుల్లో భాగంగా ట్రాక్టర్ ద్వారా దమ్ము పనులు

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

వరుసగా దాడి చేస్తున్న ప్రకృతి విపత్తులు ఒక వైపు, వివిధ తెగుళ్ల దాడివల్ల దిగజారుతున్న దిగుబడులు మరోవైపు, ప్రభుత్వం నుంచి నానాటికి తగ్గుతున్న ప్రోత్సాహంతో పెరుగుతున్న పెట్టుబడులు ఇంకోవైపు.... వెరసి రైతులకు వరి సాగు భారంగా మారింది. నారు మడులు వేసింది మొదలు కోత కోసి... పంట దక్కే వరకూ ఖర్చులు అధికమయ్యాయి. ఎన్నో వ్యయ, ప్రయాసలు పడి సాగు చేస్తే పూర్తిస్థాయిలో గిట్టుబాటు ధర దక్కని పరిస్థితి. యాంత్రీకరణలో భాగంగా ట్రాక్టర్ వినియోగంతో సాగు సులభతరం అయినప్పటికీ పెరిగిన డీజిల్ ధరలతో సాగు వ్యయం పెరిగి ఇబ్బందులు తప్పడంలేదు. ఈ ఏడాది కాకినాడ జిల్లాలో ఈ ఏడాది రబీ సీజన్లో 1.70 లక్షల ఎకరాలు, తూర్పు గోదావరి జిల్లాలో 71,711 ఎకరాలు, బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 1.95 లక్షలు ఎకరాల్లో రైతులు వరిని సాగు చేస్తారని వ్యవసాయ శాఖ అంచనా వేసింది.

ఏటా పెరుగుతున్న సాగు వ్యయం

నాలుగేళ్ల క్రితం ఎకరా వరి పంట సాగుకు రూ.24 నుంచి 26 వేలు ఖర్చు అయ్యేది. ఇప్పుడు రూ.35 వేలు నుంచి రూ.40 వేలకు పెట్టుబడి ఖర్చులు పెరిగాయి. సాగులో దమ్ము, నూర్పుడి, రవాణా తదితర అన్ని పనులకు ట్రాక్టర్ల వినియోగం బాగా పెరిగింది. మెట్ట ప్రాంతాల్లో సాగునీటిని తోడేందుకు మోటార్లు అవసరం ఉంటుంది. అలాగే కోతల సమ యంలో యంత్రాలనే ఎక్కువగా వినియోగిస్తున్నారు. దీంతో ప్రతి దానికి డీజిల్ అవసరం బాగా పెరిగింది. పదేళ్ల క్రితం లీటర్ డీజిల్ ధర రూ.60 ఉండగా ఇప్పుడు రూ.100 కు చేరింది. డీజిల్ ధరల ప్రభావం సాగుపై పూర్తిగా పడడంతో రైతులకు ఆర్థిక కష్టాలు ఎక్కువయ్యాయి. రెండేళ్ల క్రితం ఎకరా దమ్ముకి రూ.2,100 ఉంటే ఈ ఏడాది రూ.3 వేలకు పెరిగింది. మరోవైపు గత ఏడాదితో పోలిస్తే పొటాష్, డిఏపి వంటి ఎరువులు రూ.150 నుంచి 350 వరకు పెరిగాయి. ఖరీఫ్‌లో ధాన్యం అమ్మగా వచ్చిన సొమ్ములను పాత అప్పులు తీర్చగా, రబీ పెట్టుబడులు కోసం పలువు రైతులు ఇప్పుడు కొత్త అప్పులు చేసి సాగు చేపట్టాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి.

పెరిగిన పెట్టుబడి

గతంతో పోలిస్తే ట్రాక్టర్, కూలీలు, ఎరువుల ధరలు విపరీతంగా పెరిగాయి. మరోవైపు బయట మార్కెట్లో నిత్యావసర సరుకులు ధరలు నింగిని అంటుతు న్నాయి. కానీ ఆ స్థాయిలో పంటలకు గిట్టుబాటు ధర దక్కడం లేదు. కేంద్ర ప్రభుత్వం కంటి తుడుపు చర్యగా మాత్రమే కొంతమేర మద్దతు ధరలను పెంచి చేతులు దులుపుకుంటోంది.

మాగంటి బాబి,రైతు, గండేపల్లి

అక్కరకు రాని రైతు భరోసా కేంద్రాలు

రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసినా ఎరువులు, పురుగు మందులు లభ్యం కావడం లేదు. బయట మార్కెట్లలో కొనుగోలు చేయాల్సి వస్తుంది. ట్రాక్టర్ ఖర్చులు విపరీతంగా పెరిగాయి. ఇప్పుడు రబీ సాగు కోసం మళ్లీ అప్పులు చేయాల్సి వస్తుంది.

పి.రాములు, రైతు, బలరామపురం, రౌతులపూడి మండలం

పోతులూరులో గొర్రగేదె ...

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ప్రతిపాడు మండలం పోతులూరి గ్రామ సమీపంలో ఓదరమెట్ట కాలువలో అడవి గొర్రగేదె ప్రత్యక్షం కావడంతో గ్రామస్తులు భయాందోళనలకు గురవుతున్నారు. గత ఏడాది ఇదే ప్రాంతంలో పెద్దపులి మూడు నెలలపాటు మఖాం వేసి ప్రజలను అధికారులను ముప్పు తిప్పలు పెట్టిన అంశం మరువక ముందే అటవీ ప్రాంతంలో నివసించే గొర్రగేదె నివాస ప్రాంతాల్లోకి రావడంతో ప్రజలు ఆందోళన గురవుతున్నారు. అటవీ ప్రాంతం నుండి దారితప్పి వచ్చి నీళ్ల తాగే నిమిత్తం కాలువలోకి దిగి ఊబిలో ఇరుక్కుపోయినట్టుగా గ్రామస్తులు తెలిపారు. గొర్రగేదెలు గుంపులుగా ఉన్నప్పుడు మాత్రమే దాడి చేస్తాయని దీని వల్ల ఏ ఆందోళన చెందనవసరం లేదని వన్యప్రాణప్రియులు పేర్కొంటున్నారు. వెంటనే అధికారులు గొర్రగేదిని కాపాడి అడవిలోకి తరలించే ఏర్పాటు చేయాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

పోతులూరు వద్ద చెరువులో చిక్కుకున్న అడవి గొర్రగేద

ఆలయంలో జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా

జిల్లా అన్ని రంగాల్లో సుభిక్షంగా ఉండాలి..

- కలెక్టర్ కృతిక శుక్లా

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

2023 నూతన సంవత్సరము లో జిల్లా వ్యవసాయపరంగా, పారిశ్రామికంగా విద్యా పరంగా అన్ని రంగాల్లో సుభిక్షంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కత్తికా శుక్ల ఆకాంక్షించారు. నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా ఆదివారం సామర్లకోట పంచారామ క్షేత్రం భీమేశ్వర ఆలయ దర్శనానికి కలెక్టర్ సోదరితో కలిసి వచ్చారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన కలెక్టర్ కుటుంబీకులకు ఆలయ ఇఒ. డి.నాగమల్లేశ్వర రావు ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు ఆలయం మర్యాదలతో స్వాగతం పలికారు. పూజల అనంతరం నంది మండపంలో వేద ఆశీర్వచనాలు ప్రసాదాలు ఈవో అందజేశారు. జిల్లా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ జిల్లా అన్ని రంగాల్లో అభివద్ధి సాధించాలని కోరుకున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో తిరుపతి ఆలయ ఇఒ పులి నారాయణమూర్తి, ఏఎస్ఐ వెంకటరత్నం, వీఆర్వో నల్లజర్ల మురళీకృష్ణ, ఆలయ అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.

రైఫిల్ షూటింగ్‌లో శ్రీరామ్‌కు ద్వితీయ స్థానం

ప్రజాశక్తి -రౌతులపూడి

రాజమహేంద్రవరంలో ఇటీవల నిర్వహించిన రాష్ట్రస్థాయి రై ఫిల్ షూటింగ్ అండర్ 19 పోటీలలో సిహెచ్ సాయి మనీష్ శ్రీరామ్ ద్వితీయ స్థానం సాధించాడు. నెల్లూరు జిల్లా వెంకటగిరిలో ఏపిఆర్‌జెసిలో ఇంటర్ చదువుతున్నాడు. గతంలో జిల్లాస్థాయి పోటీలలోనూ సాయి మనీష్ శ్రీరామ్ ప్రతిభ కనబరిచాడు. అదేవిధంగా రౌతులపూడికి చెందిన యామల జోగినాయుడు హేమర్ త్రోలో జాతియస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. రాష్ట్ర స్థాయి పోటీలలో మొదటసారి పాల్గొని ఘనత సాధించాడు రౌతుల పూడికి చెందిన ఈ విద్యార్థి కాకినాడలో ఐడియల్ కళాశాలలో డిగ్రీ చదువుతున్నాడు.

అసాంఘిక కార్యకలాపాలపై అప్రమత్తం

ప్రజాశక్తి - కాజులూరు

సంక్రాంతి పండుగ నేపథ్యంలో గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలు జరగ కుండా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని గొల్లపాలెం ఎస్ఐ ఎస్ తులసీరామ్ తెలిపారు. ఆదివారం గొల్లపాలెం పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో సచివాలయ మహిళా పోలీసులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తులసీ రామ్ మాట్లాడుతూ సంక్రాంతి పండగను పురస్కరించుకుని గ్రామాలలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా మహిళా పోలీ సులు అప్రమత్తంగా ఉండాలని స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించా లన్నారు. సచివాలయం మహిళ పోలీసులు బామరాజు, పైడిలక్ష్మి, కూనపరెడ్డి ధనలక్ష్మి, భాగ్యశ్రీ ,సాహిత్య ,ప్రవీణ కుమారి, జయశ్రీ పాల్గొన్నారు.

కలెక్టర్ కృతికా శుక్లాకుశుభాకాంక్షలు తెలియజేస్తున్న ఎస్‌పి రవీంద్రనాథ్ బాబు

కాకినాడ ఆర్‌డిఓ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

రాయభూపాలపట్నంలో చిన్నారులతో కేక్ కట్ చేయిస్తున్న నాగేంద్రబాబు

కాజులూరులో ఎంపిపి భారతి మురళి ఎంపిడిఒ ఇందిరాదేవిలకు సిబ్బంది శుభాకాంక్షలు

ఉత్సాహంతో... న్యూ ఇయర్ సంబరాలు

ప్రజాశక్తి - యంత్రాంగం

నూతన ఆంగ్ల సంవత్సరం 2023 వేడుకలను జిల్లా అంతటా సుహృద్భావ వాతావరణంలో ఆనందో త్సాహాలతో సంతోషాలతో నిర్వహించారు. ప్రజాప్రతినిధులను, ఉన్నత స్థాయి అధికారులను అధికారులు, ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు మర్యాదపూర్వకంగా శుభాకాంక్షలు తెలియజేశారు.

ప్రజాశక్తి - కాకినాడ

నూతన సంవత్సరం 2023 వేడుకల సందర్భంగా కలెక్టర్ కృతికా శుకాను ఆదివారం ఎస్‌పి ఎం.రవీంద్రనాథ్ బాబు మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన వెంట ఎఎస్‌పిలు పి.శ్రీనివాస్, బి.సత్యనారాయణ, ఎస్.బి. డిఎస్‌పి ఎం.అంబికాప్రసాద్ ఉన్నారు. **కాకినాడ కార్పొరేషన్:** కాకినాడ వైసిపీ కార్యాలయంలో సిటీ ఎంఎల్ఎ ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసిన నిర్వహించారు. జనసేన పిఎసిసి సభ్యులు పంతనానాజీ కిజనసేన నాయకులు కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. పలువురు వికలాంగులకు సైకిళ్లను పంపిణీ చేశారు. కాకినాడ మాజీ ఎంఎల్ఎ కొండబాబు నివాసం వద్ద తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టరేట్‌లో డిఆర్ఓ శ్రీధర్ రెడ్డిని జిల్లా అధికారులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆర్‌డిఒ కార్యాలయంలో ఆర్‌డిఒ బివి రమణను తహశీల్దార్లు, రేషన్ డీలర్లు, కార్యాలయ సిబ్బందితోపాటుగా అధికారులు శుభాకాంక్షలు తెలిపారు. - జిల్లా దేవదాయ శాఖ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ మేడేపల్లి విజయరాజును ఈవోలు, అర్చకులు శుభాకాంక్షలు తెలిపారు. - జడ్‌పి చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు, సీఈఓ ఎన్‌వి సత్యనారాయణ ఆధ్వర్యంలో జడ్‌పి కార్యాలయంలో జరిగిన వేడుకల్లో జడ్‌పి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. జిల్లా పంచాయతీ కార్యాల యంలో డిపిఓ ఆర్ విక్టర్‌కు సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. ఆర్డబ్ల్యుఎస్ కార్యాలయంలో ఎస్ఇ ఎం.శ్రీనివాస్‌కు సిబ్బంది భాకాంక్షలు తెలిపారు. **ఏలేశ్వరం:** మండల వైసిపి ఇన్చార్జ్ బదిరెడ్డి గోవిందబాబు ఆధ్వర్యంలో ప్రత్తిపాడు ఎంఎల్ఎ పర్వత పూర్ణచంద్ర ప్రసాద్‌ను గజమాలతో సత్కరించి భారీ కేకును కట్ చేయించారు. చైర్ పర్సన్ అలమండ సత్యవతికి ఇంటి వద్ద స్థానిక నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. లింగవరం కాలనీలో వైసిపి నేత బొద్దిరెడ్డి గోపి ఇంటి వద్ద నూతన సంవత్సర వేడుకలకు కార్యకర్తలు నాయకులు హాజర య్యారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎపిసిసి సభ్యులు, ప్రత్తిపాడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఉమ్మిడి వెంకట్రావు నివాసానికి కాంగ్రెస్ కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. టిడిపి కాకినాడ జిల్లా అధికార ప్రతినిధి పైల సుభాష్ చంద్రబోస్ నివాసానికి ఆ పార్టీ కార్యకర్తలు అభిమానులు చేరుకుని శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమాలలో మండల వైస్ పర్సన్ చిక్కాల రాజ్యలక్ష్మి, లింగంపర్తి పిఎసిఎస్ అధ్యక్షులు చిక్కాల లక్ష్మణరావు, వైసిపి మండల కన్వీనర్ అడపా పార్థసారథి, ఇజనిగిరి ప్రసాద్, బుద్ధ సూర్య ప్రకాశరావు, కాంగ్రెస్ నాయకులు ధర్నాలకోట శ్రీను, మొయ్యేటి సూర్య ప్రకాశరావు, కొప్పన కోటేశ్వరరావు, యనమల రాజా, శక్తి కోఆర్డినేటర్ ఉమ్మిడి సురేష్ తదితరులు ఉన్నారు. **కాజులూరు** కాజులూరులో ఎంపిపి మాత భారతి మురళి జడ్‌పిటిసి వెంకట సుబ్బారావుకు ఎంపిడిఒ ఇందిరా దేవిలకు మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు సచివాలయ ఉద్యోగులు ఎంపిటిసిలు సర్పంచులు అభినందనలు తెలియజేశారు, తహ శీల్దార్ కు రెవెన్యూ ఉద్యోగులు సిబ్బంది గొల్లపాలెం పోలీస్ స్టేషన్లో మహిళా పోలీ సులు వేడుకలు జరుపుకుని కేకు కట్ చేశారు. **రౌతులపూడి:** మండలంలో ఆయా గ్రామాలలో సర్పంచులు. ఎంపీటీసీ సభ్యులు జడ్‌పిటిసి గొల్లు లక్ష్మణ మూర్తి. ఎంపిపి గంటి మల్ల రాజ్యలక్ష్మిలను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో గోవిందును సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు శుభాకాంక్షలు తెలియ జేశారు **సామర్లకోట రూరల్** మండలం అచ్చంపేట క్యాంప్ కార్యాలయంలో పెద్దాపురం ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్పను టిడిపి కార్యకర్తలు నాయ కులు ప్రజాప్రతినిధులు అధికారులు శుభాకాంక్షలు తెలిపారు. ఎంఎల్ఎ రాజప్ప తనయుడు నిమ్మకాయల రంగనాగ్, సోదరుడు నిమ్మ కాయల జగ్గయ్య నాయుడు, 77 రాజు, మండల పట్టణ పట్టణ టిడిపి అధ్యక్షులు తోటకూర శ్రీనివాస్, అడబాల కుమారస్వామి, కార్యదర్శి బడుగు శ్రీకాంత్ కాకినాడ తెలుగు రైతు అధ్యక్షులు పాలకుర్తి శ్రీనివాసాచార్యుల చౌదరి శ్రీనుబాబు సర్పంచులు పాల్గొన్నారు. వేట్లపాలెంలోఎంపీపీ బొబ్బరాడ సత్తి బాబును, సామర్లకోటలో జడ్‌పిటిసి ఎలిశెట్టి అమత నరేష్ దంపతులను, మండల స్థాయి నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. **గండేపల్లి** మండలం ఎన్‌టి. రాజాపురంలో జడ్‌పిటిసి పరిమి వెంకటలక్ష్మి మంగ తాయారు బాబు, ఎంపీపీ చలగల దొరబాబులను వారివారి ఇళ్ల వద్ద మండల నాయకులు, కార్యకర్తలు, అధికారులు శుభాకాంక్షలు తెలిపారు. మురారి గ్రామ ఉప సర్పంచ్ వసంత్ ఇంటి వద్ద, వైసీపీ మండల అధ్యక్షులు కందుల చిట్టిబాబు ఇంటి వద్ద, సింగం పాలెంలో సీనియర్ టిడిపి నాయకులు కోర్పు లచ్చయ్య దొర, టిడిపి మండల అధ్యక్షులు పోతుల మోహన్ రావులకు నాయకులు కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. **పెద్దాపురం** మండల పరిధిలోని రాయ భూపాలపట్నం పిఎసిఎస్ చైర్మన్ నల్లల నాగేంద్రబాబు ఆధ్వర్యంలో పాఠశాలల విద్యార్థులతో కేక్ కట్ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

అచ్చంపేటలో ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్పకు నాయకుల శుభాకాంక్షలు

న్యూఇయర్ కేక్ కట్ చేస్తున్న ఎంఎల్ఎ పర్వత పూర్ణచంద్రరావు



గండేపల్లి మండలం జడ్‌పిటిసి పరిమి వెంకటలక్ష్మికి అధికారుల శుభాకాంక్షలు

కొప్పిశెట్టి లక్ష్మయ్య జ్ఞాపకార్థం రూ.3 లక్షల చెక్కు అందిస్తున్న అతని కుమారుడు బాబి

లయన్స్ న్యూ ఇయర్ సేవలు

ప్రజాశక్తి - తాళ్లరేవు:

తాళ్ళరేవు లయన్స్ క్లబ్ చేపలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. లయన్స్ క్లబ్ జిల్లా లయన్స్ గవర్నర్ మాటూరి మంగతాయారు (316 బి), రీజియన్ 3, జోన్ 1, అధికారిక పర్యటనలో భాగంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వ హించారు. నిరుపేదలకు నిత్యం భోజనం పంపించేందుకు కొప్పిశెట్టి లక్ష్మయ్య జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు రూ. 3 లక్షలు నిధి ఏర్పాటు ఏర్పాటు చేసినట్లు తాళ్ళరేవు లయన్స్ క్లబ్ అధ్యక్షులు బిళ్ళకుర్తి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అనంతరం లయన్ సభ్యులు గూడాల శ్రీనివాసరావు దంపతులు నిరుపేదలకు బట్టలు పంపిణీ చేశారు. తాళ్ళరేవు జడ్‌పి ఉన్నత పాఠశాల లో లయన్ వల్లీబాబు ఎడ్యుకేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సుమారు రూ.లక్షతో ఏర్పాటుచేసిన సైకిల్ షెడ్డు ప్రారంభించారు. అనంతరం తాళ్ళరేవు ఆసుపత్రిలో చెల్లూరి ప్రభాకరరెడ్డి ఆర్థిక సహకారంతో బి.పి. ఆపరేటర్లు, వాటికి సంబంధించిన సామగ్రి అందజేశారు. అనంతరం క్లబ్ హాల్‌లో నిరుపేద మహిళలకు కుట్టు మిషను, మెరిట్ స్కాలర్ షిప్‌లు, బీరువా, జడ్‌పి ఉన్నత పాఠశాల జి.వేమవరంలో లయన్ సభ్యులు ధూళిపూడి బాబి ఆర్థిక సహకారంతో విద్యార్థినులకు శానిటరీ పేడ్‌లను అందజేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు బిళ్ళకుర్తి శ్రీనివాసరెడ్డి, కార్యదర్శి సామా భగవాన్ గుప్తా, కోశాధికారి పొన్నాడ పేరయ్య రాజు, వేలూరి సూర్యనారాయణ,నున్న దత్తు, వినోద్, సతీష్, నామన నరసింహారావు, చోడే శ్రీనివాస్, మాలతి వసుంధర, శివాజీ,ఉమా, సూర్యనారాయణ రాజు, అజయ్, చంద్రాల బుజ్జి, చంటి రాజు, రాయపరాజు, ధూళిపూడి బాబి పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



మరో భారీ బ్యాంకింగ్ స్కామ్

7 నుంచి కరపలో క్రికెట్ టోర్నీ

ప్రజాశక్తి -కరప

సంక్రాంతి పండగను పురస్కరించుకుని ప్రతి ఏటా క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ కరప (సిఎకె)ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్‌ను ఈ సంవత్సరం యాళ్ల వెంకటరాజు మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్‌గా నిర్వహిస్తున్నట్టు సిఏకె అధ్యక్షుడు దేవు మధు వీరేష్ ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈసారి మండల వ్యాప్తంగా 30జట్లు ఈ టోర్నమెంట్ లో పాల్గొంటున్నాయన్నారు. ఈ నెల 7వ తేదీన టోర్నమెంట్ ప్రారంభమవుతుందని 16వ తేదీన ఫైనల్ మ్యాచ్‌తో టోర్నమెంట్ ముగుస్తుందని తెలిపారు. 20 జట్లు నాకౌట్ మ్యాచ్‌లు ఆడతాయని వాటిలో ఫైనల్‌కు చేరిన రెండు జట్లు ఇప్పటికే మెయిన్ టోర్నీ కి అర్హత సాధించిన ఆరు జట్లతో కలుస్తాయన్నారు. మొత్తం ఎనిమిది జట్లు ప్రధాన టోర్నీలో తలపడతాయని తెలిపారు. నాకౌట్ టోర్నమెంట్ ట్రోఫీని నక్కా భాస్కరమ్మ జ్ఞాపకార్థం అందజేస్తున్నామన్నారు అలాగే దేవు సూర్యనారాయణ మూర్తి జ్ఞాపకార్థం సుమారు రూ.రెండు లక్షలతో గోల్డ్ కప్ రోలింగ్ ట్రోఫీని ఫైనల్‌లో విజేతగా నిలిచే జట్టుకు ప్రదానం చేస్తామన్నారు. ఈ టోర్నమెంట్ ప్రారంభ ముగింపు ఉత్సవాలకు అన్ని పార్టీలకు చెందిన నియోజకవర్గ స్థాయి ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు విచ్చేస్తారని మధువీరేష్ వివరించారు. అనంతరం ఆయన పోస్టర్‌ను ఆవిష్కరించి టోర్నీ నియమ నిబంధన లను వివరించారు., ఆయా మ్యాచ్లో తలపడే జట్లను డ్రా ద్వారా ప్రకటించారు. కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహకులు నక్కా భీమ్, పోలిశెట్టి వాసు, పెకేటి ప్రసాద్, శాఖ శ్రీనివాస్, అడపా శ్రీనివాస్, ఆయా జట్ల కెప్టెన్లు పాల్గొన్నారు.

బిసి కార్పొరేషన్లకు రూ.10వేల కోట్లు ప్రకటించాలి

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

ఈ ఏడాదిలోనైనా రాష్ట్ర ప్రభుత్వం బీసీల కార్పొరేషన్లకు పదివేల కోట్ల రూపాయలను కేటాయించి వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు తగు చర్యలు తీసుకోవాలని సమైక్య తూర్పుగోదావరి జిల్లా బీసీ ప్రజా సంక్షేమ సంఘం అధ్యక్షుడు వాసంశెట్టి రాజేశ్వరరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం కాకినాడ ఇంద్రపాలెంలో ఉన్న ఆయన కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. ఆయనకు పలువురు వచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాజేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 56 కార్పొరేషన్లకు చైర్మన్లను, డైరెక్టర్లను నియమించిందని వారి పదవీకాలం గత డిసెంబర్ నెలలో ముగిసిందని ఈ రెండేళ్ల కాలంలో ఏ కార్పొరేషన్ల ద్వారా ఎటువంటి రుణాలు అందించలేక పోయిందన్నారు. ఈసారి రాష్ట్ర బడ్జెట్లో అన్ని కార్పొరేషన్లకు కలిపి పదివేల కోట్ల రూపాయలు కేటాయించాలని కోరారు.

ఇంద్రపాలెంలో కేక్ కట్ చేస్తున్న బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు రాజేశ్వరరావు

అలాగే రానున్న 2024 ఎన్నికలలో అన్ని రాజకీయ పార్టీలు బీసీలకు అధిక శాతంలో అసెంబ్లీ, పార్లమెంట్ సీట్లను కేటాయించి రాజకీయ ప్రాధాన్యం కల్పించాలని డిమాండ్ చేశారు. బీసీలను ఏ పార్టీలైన స్వప్రయోజ నాలకు వినియోగించుకుంటే వారికి తగిన బుద్ధి చెబుతామని రాజేశ్వరరావు హెచ్చరించారు.

సమావేశంలో మాట్లాడుతున్న ప్రజానాట్యమండలి మండల కార్యదర్శి వీర్రాజు

కళాకారులకు రూ.5 వేలు పింఛన్ ఇవ్వండి

- ప్రజానాట్యమండలి విజ్ఞప్తి

ప్రజాశక్తి - పెద్దాపురం

కళలనే నమ్ముకుని జీవితాన్ని గడిపి వృద్ధాప్యంలో ఆదుకునే వారు లేక ఎన్నో అవస్థలు పడుతున్న వద్ధ కళాకారులకు ప్రతి నెల రూ.5 వేలు పింఛను ఇచ్చి ఆదుకోవాలని ప్రజానాట్యమండలి మండల కార్యదర్శి రొంగల వీర్రాజు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం స్థానిక వరహాలయ్యపేటలోని యాసలపు సూర్యారావు భవనంలో సీనియర్ కళాకారుడు ముసిడిపల్లి పుల్లారావు అధ్యక్షతన జరిగిన ప్రజానాట్య మండలి సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత మూడేళ్ళుగా కళాకారులకు రూ3 వేలు మాత్రమే పింఛన్ ఇస్తున్నార న్నారు. రోజురోజుకు నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి పోతు న్నందున వృద్ధ కళాకారులు చాలా అవస్థలు పడుతున్నారన్నారు. జీవిత చరమాంకంలో కళాకారులు పడుతున్న అవస్థలను దష్టిలో పెట్టుకుని పింఛన్ రూ.5 ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. సీనియర్ కళాకారుడు దారపురెడ్డి కృష్ణ మాట్లా డుతూ ఇతర పింఛన్ దారులకు ప్రతి ఏడాది రూ 250 చొప్పున పింఛన్ సొమ్ము పెంచారని, వృద్ధ కళాకారులకు మాత్రం పింఛన్ పెంచలేదన్నారు. సీనియర్ కళాకారుడు మహాపాతిన రాంబాబు మాట్లాడుతూ ప్రస్తుతం కళారూపాలను, కళాకారులను ఎవరూ ఆదుకునే పరిస్థితి లేదన్నారు. ఈ తరు ణంలో ప్రభుత్వం స్పందించి కళాకారులకు రూ.5 వేలు పింఛను ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

పాస్టర్ రూబెన్ ఆధ్వర్యంలో పేదలకు చీరలు పంపిణీ చేస్తున్న దాతలు

పేదలకు చీరల పంపిణీ

ప్రజాశక్తి - తాళ్లరేవు

తాళ్లరేవు పెంకె వారి పేటలో న్యూ బేతేస్తా ప్రార్ధన మందిరంలో సుమారు 50 మంది వృద్ధులకు పాస్టర్ డి.అభిషేక్ రూబెన్ చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన పలు పోటీల్లో గెలుపొందిన చిన్నారులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో డి.యాకోబు ,రూతమ్మ, మల్లాడి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

పంతం నానాజీకి శుభాకాంక్షలు తెలుపుతున్న కరప మండల జనసేన నాయకులు

నానాజీకి కొండబాబు శుభాకాంక్షలు

ప్రజాశక్తి - కరప

కరప మండల సీనియర్ నాయకులు భోగిరెడ్డి కొండబాబు ఆధ్వర్యంలో కాకినాడ రూరల్ జనసేన నాయకుడు పంతం నానాజీ కి మొక్కను అందజేసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతోపాటు కరప మండల జనసేన పార్టీ, రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ భోగిరెడ్డి గంగాధర్, యాళ్ళ వి.వి. సత్య నారాయణ, బిరుదా వి.వి. సత్యనారాయణ, ఉపాధ్యక్షులు సైనవరపు భవాని శంకర్, నాయకులు జిల్లెల్ల ప్రసాద్, పవన్ కుమార్, గొల్లపల్లి శేఖర్ పాల్గొన్నారు.

బాల మందిరం శిక్షణ తరగతులు

ప్రజాశక్తి - సామర్లకోటరూరల్

మండలం మాధవ్ పట్నం జమున నగర్ కాలనీలో ఆదివారం సాయంత్రం బాలమందిరం శిక్షణ తరగతులు నిర్వహించారు. అంగర లక్ష్మీకాంతం ఎడ్యుకేషనల్ సొసైటీ, బాల మందిరం కన్వీనర్ అంగర గోపాలకష్ణ ఆధ్వర్యంలో విద్యార్థులకు బాలసాహిత్యం, గ్రంథాలయంలో కథలు చదివించి, పుస్తక సమీక్ష నిర్వహించారు. మంచిపనులు అనే కథను నాటకీకరణ గావించి ప్రదర్శించారు. చిట్టి ఊహలు బాలలపత్రిక రూపకల్పన కు ఎడిటోరియల్ టీమ్ ప్రణాళికను సిద్ధం చేశారు. తొలుత 2023 నూతన సంవత్సర వేడుకలు విద్యార్థులు నిర్వహించారు. సమయం సద్వినియోగం, స్వాట్ అనాలసిస్ అంశంపై కన్వీనర్ గోపాలకష్ణ అవగాహన కల్పించారు. వచ్చే ఆదివారం రంగవల్లులు, చిత్రలేఖనం అంశాలపై విద్యార్థులకు పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో బాలమందిరం విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మంచి పనులు నాటికలో బాలమందిరం విద్యార్థులు

చదవడం మాకిష్టం...

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలోని కాకినాడ గాంధీనగర్ శాఖ గ్రంధా లయంలో ఆదివారం పాఠశాల విద్యార్థులతో చదవడం మాకిష్టం - సండే స్టోరీ టైం కార్యక్రమంలో నీతి కథలను వివరించారు. కాకినాడ నగరంలోని పాఠశాలలకు చెందిన విద్యార్థులు బి.హారిక, పి. అనిమేష్,తనుశ్రీ, నిఖిలేష్, బి. హాసిని తదితర విద్యార్థినీ విద్యార్థులు కథలు చెప్పారు. లైబ్రేరియన్ ములంపాక శ్రీనివాసరావు మాట్లాడుతూ కాకినాడ గాంధీ నగర్ శాఖ గ్రంథాలయంలో 45 వారాల నుంచి చదవడం మకిష్టం కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.

గాంధీనగర్ గ్రంథాలయంలో స్టోరీ టైంలో విద్యార్థులు

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
తూర్పుగోదావరి, కోనసీమ జిల్లాల సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 94432
కాకినాడ, కోనసీమ జిల్లాల సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99189

జిల్లాలో 2,800 కొత్త రేషన్ కార్డులు

- ప్రజాశక్తితో డిఎస్‌ఒ ప్రసాదరావు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

జిల్లాలో కొత్తగా 2,800 రేషన్ కార్డులు మంజూరు చేసినట్లు జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ప్రసాదరావు తెలిపారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకొచ్చిన తర్వాత ప్రజా పంపిణీ వ్యవస్థలో మార్పులు తెచ్చిన విషయం విదితమే. దీనిలో భాగంగా 'ఇంటింటికీ రేషన్' పేరుతో సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఎమ్‌డియు వాహనాల ద్వారా యువతకు ఉపాధి కల్పించి, లబ్ధిదారులకు ఇంటి వద్దనే నిత్యావసర సరుకుల పంపిణీ జరుగుతోంది. గడిచిన రెండేళ్లలో ఈ వాహనాలు వీధి చివర క్యూ ఏర్పాటు చేసి అక్కడే సరఫరా చేస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ లక్ష్యాన్ని, దీనిపై చేసేందుకు మండలానికి ఒక వాహనానికి రూట్‌మ్యాప్‌తో పాటు జిపిఎస్ ఏర్పాటు చేశారు. రాష్ట్ర, జిల్లా కేంద్రాల నుంచి పర్యవేక్షణ ప్రారంభించారు. ఈ సందర్భంగా 'ప్రజాశక్తి'తో మాట్లాడారు. కొత్త కార్డుల మంజూరు, ప్రజా పంపిణీ వ్యవస్థలో పారదర్శకత అమలు చేస్తున్న విధానాలు ఆయన మాటల్లోనే...

జిల్లాలో రేషన్ షాపులు ఎన్ని, ఎంత మంది లబ్ధిదారులు ఉన్నారు..?

జిల్లాలో 870 రేషన్ షాపులు ఉన్నాయి. ఎండియు వాహనాలు 364 ఉన్నాయి. రేషన్ కార్డులు 5,61,726 ఉన్నాయి. ప్రజా పంపిణీ వ్యవస్థలో సమూల మార్పులు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. గతంలో లబ్ధిదారులు రేషన్ దుకాణాలకు వెళ్లి గంటల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితులు ఉండేవి. 'ఇంటింటికీ రేషన్' అమలు నేపథ్యంలో ఎండియు వాహనాలు అందుబాటులోకి రావటంతో లబ్ధిదారులకు ప్రతి నెల సరుకులు ఇంటి వద్దకే అందిస్తున్నారు. దీంతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పంపిణీ వ్యవస్థలో పారదర్శకతను పెంచేందుకు తాజాగా జిపిఎస్‌ను అందుబాటులోకి తెచ్చేందుకు చర్యలు ప్రారంభించాం.

జిల్లాలో ఎన్ని వాహనాలకు జిపిఎస్ ఏర్పాటు చేశారు. దీంతో ప్రయోజనాలు ఏమిటి..?

మొబైల్ డిస్పెన్సింగ్ యూనిట్ (ఎండియు) పేరుతో ఇంటింటికీ రేషన్ పంపిణీ జరుగుతోంది. అయితే కొన్ని చోట్ల వాహనాన్ని ఒక్కచోటే నిలిపి లబ్ధిదారులను అక్కడకు పిలిచి పంపిణీ చేస్తున్నారనే విమర్శలు విన్పిస్తున్నాయి. దీంతో వృద్ధులు, వికలాంగులు ఇబ్బందులు పడుతున్నారని తెలిసింది. ఈ నేపథ్యంలో రూట్ మ్యాపింగ్, జిపిఎస్ పరికరాలు అందుబాటులోకి తెచ్చాము. ప్రస్తుతం జిల్లాలోని 19 మండలాల్లో మండలానికి ఒకటి చొప్పున సిసి కెమెరాలు, జిపిఎస్ వ్యవస్థను ఏర్పాటు చేసి రాష్ట్ర, జిల్లా పౌరసరఫరాల శాఖ కార్యాలయాల నుంచి పర్యవేక్షణ జరుగుతోంది. దీంతో పారదర్శకంగా పంపిణీ జరగనుంది.

జిపిఎస్ ఏర్పాటుతో ప్రయోజనాలు ఏమిటి..?

కార్డుదారుల ప్రాంతాలను ముందుగానే గుర్తించి వాటికి సంబంధించిన వివరాలు నమోదు చేస్తారు. ఎండియు వాహనం ఆ ప్రాంతానికి వెళ్లినప్పుడు అది నిక్షిప్తమవుతుంది. ఇతర ప్రదేశాల్లోకి వెళితే ఆన్‌లైన్‌లో తీసుకుంటారు. దీంతో ఎండియు ఆపరేటర్లు తప్పనిసరిగా ఇంటింటికీ వెళ్లాల్సిన పరిస్థితి ఉంటుంది. దీంతో ఒక్క బటన్ నొక్కగానే ఎండియు వాహనం ఎక్కడెక్కడికి వెళ్లిందన్న సమాచారం తెలిసిపోతుంది. దీంతో మరింత పకడ్బందీగా ఇంటింటికీ రేషన్ అమలు కానుంది. ఇది విజయవంతం అయితే రాబోయే రోజుల్లో అన్ని వాహనాలకు రూట్ మ్యాపింగ్, జిపిఎస్ పరికరాలు అమర్చేందుకు చర్యలు చేపట్టనున్నాము.

జిల్లాలో కొత్త రేషన్ కార్డులు ఎంతమందికి మంజూరు చేశారు. ఉచిత రేషన్ పరిస్థితి ఏంటి?

జిల్లాకు 2,800మందికి కొత్త రేషన్ కార్డులు మంజూరు చేశారు. ప్రతి ఏటా జూన్, డిసెంబర్‌లో రెండు సార్లు కొత్త కార్డులు మంజూరు చేయటం జరుగుతోంది. అదే విధంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల పిడిఎస్ బియ్యం లబ్ధిదారులందరికీ ఉచితంగా పంపిణీ చేస్తున్నాం. బియ్యానికి ఒక్క రూపాయి కూడా చెల్లించాల్సిన అవసరం లేదు. ఎండియు ఆపరేటర్లు బియ్యం సరఫరాకు ఒకసారి, పంచదార, కందిపప్పులకు మరో సారి వేలి ముద్రలు తీసుకుంటారు. అంత్యోదయ కార్డు లబ్ధిదారులు పంచదార కేజీకి రూ.13.50 మాత్రమే చెల్లించాలి. మిగిలిన కార్డు దారులు అర కేజీకి రూ.17 చొప్పున చెల్లించాలి. కందిపప్పుకు ఎప్పటిలానే కేజీకి రూ.67 చెల్లించాల్సి ఉంటుంది.

సిఎం పర్యటన సాగేదిలా...

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ముఖ్యమంత్రి జగన్ ఈ నెల 3న తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో పర్యటించనున్నారు. 3వ తేదీ ఉదయం 10 గంటలకు తాడేపల్లిలోని సిఎం నివాసం నుంచి బయలుదేరి 10.10కి హెలికాప్టర్‌లో రాజమహేంద్రవరానికి బయలుదేరుతారు. మున్సిపల్ స్టేడియంలో హెలీప్యాడ్‌కు ఉదయం 11 గంటలకు చేరుకుంటారు. 11.10 గంటలకు బయలుదేరి ఉ.11.20కి ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సభా వేదికకు చేరుకుంటారు. 11.20 నుంచి మధ్యాహ్నం 1.10 వరకు వైఎస్ఆర్ పెన్షన్ కానుక పెంపుదల, స్టాల్స్ సందర్శన, లబ్ధిదారులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం ముఖ్యమంత్రి ప్రజలను ఉద్దేశించి మాట్లాడతారు. రూ.2,500 నుంచి రూ.2,750కి పెంచిన మొత్తాన్ని లబ్ధిదారులకు లాంఛనంగా జమ చేస్తారు. అనంతరం ఆర్ట్స్ కళాశాల నుంచి మ.1.10కి బయలుదేరి హెలి ప్యాడ్‌కు చేరుకుని మధ్యాహ్నం 1.40కి తిరుగుపయనమవుతారు.

త్వరలో 9వ స్నాతకోత్సవం

-జెఎన్‌టియుకె వీసీ ప్రసాదరాజు

ప్రజాశక్తి - కాకినాడ

జెఎన్‌టియుకె 9వ స్నాతకోత్సవం ఫిబ్రవరి లేదా మార్చి నెలలో జరుగు తాయని ఉపకులపతి డాకటర్ జీవిఆర్ ప్రసాదరాజు తెలిపారు. ఉపకులపతి నివాస ప్రాంగణంలో ఆదివారం నూతన ఆంగ్ల సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. డైరెక్టర్ అకడమిక్ ఆడిట్, పిఆర్‌డిఒ సిహెచ్. సాయిబాబు అధ్యక్షత వహించిన కార్యక్రమంలో వీసీ ప్రసాదరాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రెక్టార్ కె.వి. రమణ, రిజిస్ట్రార్ ఎల్.సుమలత, ఓఎస్‌టి డి.కోటేశ్వరరావు హాజరయ్యారు.

ఈసందర్భంగా వీసీ ప్రసాదరాజు మాట్లాడుతూ అందరి సమష్టి కృషి, సహాయ సహకారాలతో జెఎన్‌టియుకెను ఉన్నత శిఖరాలకు తీసుకువెళతానని తెలిపారు. యుసిఇకె కళాశాలకు 2022-23 విద్యా సంవత్సరానికి ఎన్‌బిఎ గుర్తింపు, యుసిఇఎన్ కళాశాలకు 2022-23 విద్యా సంవత్సరానికి ఏఐసిటిఈ గుర్తింపు లభించిందన్నారు. ఈ ఏడాది ముఖ్యంగా జెఎన్‌టియుకె క్యాంపస్, యుసిఇకెలో రహదారులు, డ్రెయిన్లను నిర్మించనున్నా మన్నారు. జెఎన్‌టియుకె 9వ స్నాతకోత్సవాన్ని ఈ ఏడాది ఫిబ్రవరి లేదా మార్చి నెలలో 2020-21, 2021-22 విద్యా సంవత్సరాలకు కలిపి నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. ఈ ఏడాది నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్ (న్యాక్) గుర్తింపునకు వెళ్లనున్నామ న్నారు. జెఎన్‌టియుకె ఆధ్వర్యంలో త్వరలో రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాల ఉపకులపతులతో సమావేశం ఉంటుందన్నారు. వర్సిటీలో నిర్మించనున్న విశ్వవిద్యాలయ స్నాతకోత్సవ భవన నిర్మాణాన్ని సంవత్సరంలోపు పూర్తిచేస్తామని, స్టేడియం ప్రాంగణంలో రూ.4కోట్ల నిధులతో 30గదులతో నిర్మించనున్న అలూమ్ని సెంటర్ బిల్డింగ్ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తిచేసేందుకు చర్యలు చేపట్టామ న్నారు. అలూమ్ని సెంటర్ బిల్డింగ్ నిర్మాణానికి విదేశాలలో ఉన్న పూర్వ విద్యార్థులు రూ.2కోట్ల నిధులు అందజేస్తుండగా యూనివర్శిటీ నుండి మ్యాచింగ్ గ్రాంట్‌గా రూ.2 కోట్ల నిధులు మంజూరు చేసామన్నారు. యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాకినాడ (యుసిఇకె)లో నూతన కోర్సులు, విదేశీ విశ్వవిద్యాలయాలతో కలిసి సంయుక్తంగా నిర్వహించనున్న ఐసిపి కోర్సులలో ప్రవేశాలు పొందనున్న విద్యార్థుల సౌకర్యార్థం వసతి గృహాలు, అదనపు తరగతి గదులను అందుబాటులోకి తీసుకువస్తామని అన్నారు. త్వరలో యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ నరసారావుపేటలో మరికొన్ని పిజి కోర్సులను ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. యుసిఇఎన్ కళాశాల క్యాంపస్ ను యుసిఇకె కళాశాలకు ధీటుగా అభివద్ధి చేపట్టేందుకు తగిన చర్యలు చేపడతామన్నారు. డైరెక్టర్ అకడమిక్ ప్లానింగ్ (డిపిపి) ఆధ్వర్యంలో 2023-24 విద్యా సంవత్సరానికి నేషనల్ ఎడ్యుకేషన్ ప్రోగ్రాం (ఎన్ఎస్ఈపి-2020)కు అనుగుణంగా యుజి, పిజి కోర్సులకు సిలబస్‌ను రూపొందించనున్నామని, త్వరలో జెఎన్‌టియుకె యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాకినాడ (యుసిఇకె)లో బీటెక్ సిఎస్ఈ (ఏఐ అండ్ ఎంఎల్) కోర్సు, ఎంఎస్‌సిలో డేటా సైన్స్ కోర్సు, ఎంబిఏలో హాస్పిటల్ మేనేజ్‌మెంట్ కోర్సులను ప్రవేశ పెట్టనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో డైరెక్టర్లు, యుసిఇకె ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్స్, విభాగాధిపతులు, అధ్యాపకులు, నాన్ టీచింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జెఎన్‌టియుకె డైరీని ఆవిష్కరిస్తున్న వీసీ ప్రసాద్‌రాజు, రిజిస్ట్రార్ సుమలత, వివిధ విభాగాధిపతుల

ప్రమాదకరంగా విద్యుత్ స్తంభం

ప్రజాశక్తి - చాగల్లు

చాగల్లు పంచాయతీ శివారు నూతనంగా ఏర్పడిన జగనన్న కాలనీలో విద్యుత్ స్తంభం కూలేందుకు సిద్ధంగా ఉంది. ఎది విరిగి ఎప్పుడు రోడ్డుపై పడిపోతుందోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఎటువంటి ప్రమాదం చోటుచేసుకోకముందే విద్యుత్ శాఖ అధికారులు స్పందించి స్తంభాన్ని మార్చాలని కాలనీవాసులు కోరుతున్నారు.

మండలంలో 9,800 మందికి పింఛన్లు

పెరవలి : ప్రభుత్వం పెంచిన పింఛన్లు మండలంలో సుమారు 9,800 మందికి ఇస్తున్నట్టు ఎంపిపి కె.సీతారాంప్రసాద్ తెలిపారు. మండలంలో అన్ని గ్రామాల్లో స్థానిక నాయకుల చేతుల మీదుగా ఆదివారం పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరిగిందన్నారు. ఎంఎల్ఏ జి.శ్రీనివాస్‌నాయుడు ఆదేశాల మేరకు అన్ని గ్రామాల్లో పింఛన్ల పంపిణీ చేశారన్నారు.

మృతదేహాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

మండపేట : స్థానిక బైపాస్ రోడ్‌లోని స్ప్రింగ్ బోర్డ్ స్కూల్ లేఔట్‌లో పట్టణానికి చెందిన కె.సురేష్(26) అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. అర్ధరాత్రి మద్యం మత్తులో గొడవలు పడి హత్యకు గురై ఉంటారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మృతుడు స్థానిక నాళం వారి వీధిలోని ఓ స్టూడియోలో ఫొటో గ్రాఫర్‌గా పని చేస్తున్నాడు. ఆంధ్రాబ్యాంక్ వీధిలో నివసిస్తున్నాడు. ఘటనా స్థలాన్ని డిఎస్‌పి బాలచంద్రారెడ్డి, సిఐ శివగణేష్, ఎస్ఐ అశోక్ పరిశీలించి కేసు దర్యాప్తు చేపట్టారు. శనివారం రాత్రి ఈ సంఘటన జరిగి ఉండొచ్చని పోలీసులు భావిస్తున్నారు.

కార్మికుల హక్కుల కోసం పోరాటం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

కార్మికుల హక్కుల కోసం పోరాడాలని ఐఎఫ్‌టియు రాష్ట్ర కార్యదర్శి జె.వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఆదిఆవరం రాజమహేంద్రవరం డాక్టర్ బిఆర్.అంబేద్కర్ ఆటోమొబైల్ ఇండస్ట్రియల్ అండ్ మెకానికల్ వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం ఇఫ్టూ నాయకులు నండూరి సతీష్ అధ్యక్షతన బాబాసాహెబ్ అంబేద్కర్ మెమోరియల్ లైబ్రరీలో ఆదివారం జరిగింది. ఈ సభలో వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడారు. సమస్యల పరిష్కారానికి, హక్కుల సాధనకు కార్మికులు ఐక్యంగా పోరాడాలన్నారు. ఈ సమావేశంలో పలు తీర్మానాలు చేశారు. అనంతరం నూతన కమిటీ ఎన్నిక జరిగింది. యూనియన్ అధ్యక్షులుగా నెమలి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా నండూరి సతీష్, చల్ల ఆదినారాయణ జనరల్ సెక్రెటరీగా కాగాటి జోజి సహాయ కార్యదర్శిగా సబ్బం శ్రీహరి, జమ్ము నవీన్, కోశాధికారిగా మేడపాటి ప్రసాద్ రావును ఎన్నుకున్నారు.

'కొండాలమ్మ'కు బంగారు కవచం బహూకరణ

ప్రజాశక్తి - కడియం

వేమగిరిలోని కొండాలమ్మ తల్లికి స్వర్ణాలంకత కవచం, మకర తోరణాలను ఆర్ఎస్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు రంకిరెడ్డి సుబ్బరాజు ఆదివారం బహూకరించారు. రెండేళ్ల క్రితం ఈ ఆలయాన్ని సుబ్బరాజు పునర్నిర్మించారు. ఆలయ ప్రాంగణాన్ని సుందరీకరణ కూడా చేపట్టారు. ఆలయ ప్రాంగణంలోనే అర్చకులకు సౌకర్యవంతంగా గృహస్థాశ్రమం నిర్మిస్తున్నారు. అర్చకులు కొత్తూరి సతీష్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ గోపాలకృష్ణ, మాజీ ఉపసర్పంచ్ సూరపురెడ్డి జానకిరామ్, అల్లంపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కవచ అలంకరణలో అమ్మవారు

వృద్ధులకు, వితంతువులకు చీరల పంపిణీ

ప్రజాశక్తి - గోపాలపురం

చిట్యాల్లో క్రీస్తు మినిస్ట్రీస్ ప్రార్థనాలయంలో క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకుని వృద్ధులకు, వితంతువులకు చీరలను పంపిణీ చేవారు. ఆదివారం నిర్వహించిన ఈ వేడుకల్లో వైసిపి నాయకులు ఎ.శ్రీనివాసరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ క్రీస్తు బోధనలు అనుసరణీయమన్నారు. అనంతరం క్రిస్మస్ కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో బి.వెంకటరావు, సుధీర్, ఏసురాజు తదితరులు పాల్గొన్నారు.

పంపిణీ చేసిన శ్రీనివాసరెడ్డి

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

ప్రజాశక్తి-చాగల్లు

నిడదవోలు- చాగల్లు మధ్య బ్రాహ్మణగూడెం రైల్వే స్టేషన్ దగ్గరలో గుర్తతెలియని మృతదేహం లభ్యమైందని నిడదవోలు జిఆర్‌పి హెచ్‌సి డి.శ్రీనివాసరావు ఆదివారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. బ్రాహ్మణగూడెం రైల్వే స్టేషన్ దగ్గరలో సుమారు 20 నుంచి 25 ఏళ్ల వయస్సు గల గుర్తుతెలియని వ్యక్తి రైలు నుంచి జారి పడి గాయాలతో మరణించాడన్నారు. మృతుడు నీలం, తెలుపు, ఎరుపు చిన్న గడులు కలిగిన ఫుల్ హ్యాండ్ షర్ట్, నలుపు రంగు ప్యాంట్ ధరించాడన్నారు. మృతుని కుడి చేయి మోచేయి కింద భాగంలో సోనా ఇంగ్లిష్ అక్షర పచ్చబొట్టు, కుడి చేయికి స్టీలు కడియం ఉన్నట్లు తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు, తెలిపారు. మృతుల వివరాలు తెలిసిన వారు. సెల్ నెంబర్లు 94401 750730, 70133 60296 కు ఫోన్ చేసి తెలపాలన్నారు.

పలు చోట్ల క్యాలెండర్ల ఆవిష్కరణ

ప్రజాశక్తి-యంత్రాంగం

జిల్లాలో పలు చోట్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఆదివారం 2023 క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో యుటిఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మండపేట కేశవరంలో ఎంపిపి కార్యాలయంలో యుటిఎఫ్ క్యాలెండర్, డైరీని ఎంపిపి ఉండమట్ల శ్రీనివాసు ఆదివారం ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు-నేడు కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం పాఠశాలలను అభివృద్ధి చేస్తోందన్నారు. సౌకర్యాలు వినియోగించుకుని మెరుగైన విద్యా బోధనకు ఉపాధ్యాయులు వారి వంతుగా కృషి చేసి ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎం.త్రినాధరావు, కార్యదర్శి తాడి శ్రీనివాసు, కోశాధికారి శివన్నారాయణ, గంటి వీర్రాజు తదితరులు పాల్గొన్నారు. **మామిడికుదురు** బాల బాలాజీ శెట్టిబలిజ సంఘం అప్పనపల్లి 2023 క్యాలెండర్ ను ఆలయ సహయ కమిషనర్ ఎమ్‌కెటి.నాగ వర ప్రసాద్ ఆవిష్కరించారు ఆలయ ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో అటు యాత్రికులు, ఇటు ప్రజలు, ఉద్యోగులు బాల బాలాజీ ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో పాటు సిరిసంపదలు కలిగి ఆనందమయ జీవనం సాగించాలన్నారు. సంఘం అధ్యక్షులు బొక్కా పెద్దిరాజుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి మాజీ చైర్మన్ మొల్లేటి శ్రీనివాస్ (ఎమ్ఎస్), మాజీ సర్పంచ్ బొంతు సూర్య భాస్కరరావు, పాటి గోవింద్ తదితరులు పాల్గొన్నారు. **అమలాపురం** బుద్దిస్ట్ సొసైటి ఆఫ్ ఇండియా క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి మట్టా సిద్ధార్ధ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా గౌతమ్, హరి బాబు, పిల్లి రామ్‌బాబు, మట్టి వెంకట్రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా భీమా కోరేగావ్ చరిత్రను వివరించారు. ప్రతి ఏటా జనవరి 1న భీమా కోరేగ్రావ్‌ను జ్ఞప్తికి తెచ్చుకోవాలన్నారు.

ఉండ్రాజవరం ఎపిటిఎఫ్ నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్‌ను తాడిపర్రు శ్రీజివిఎస్ఆర్ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం కోటిపల్లి సరోజిని ఆదివారం ఆవిష్కరించారు. డైరీ, జిఒల పుస్తకం, వాల్, టేబుల్ క్యాలెండర్లను ఉండ్రాజవరం మండల శాఖ అధ్యక్షులు, రాష్ట్ర కౌన్సిలర్ కోట రామ ప్రసాద్ సరోజినికి, ఉపాధ్యాయులకు బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు సర్ సిఆర్.రెడ్డి బిఇడి కళాశాల మాజీ ప్రిన్సిపల్ టివి.భీమేశ్వరరావు, ఉపాధ్యాయులు వివి.సూర్యనారాయణ, ఎం.శ్రీనివాస్, షేక్ నాగర్ మీరాసాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

యుటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎంపిపి శ్రీనివాసు

బాలబాలాజీశెట్టిబలిజ సంఘ క్యాలెండర్ ఆవిష్కరణ

అమలాపురంలోక్యాలెండర్ఆవిష్కరిస్తున్న దృశ్యం

తాడిపర్రులో ఎపిటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి పిఠాపురం వారి కోర్టులో
హెచ్.ఎం.ఓ.పి.నెం. 101/2022

బిట్వీన్:
కల్లూరి లావరాజు @ లోవరాజు ...పిటీషనరు
మరియు
శ్రీమతి కల్లూరి గాయత్రి @ జాగు గాయత్రి ...రెస్పాండెంటు

టు: శ్రీమతి కల్లూరి గాయత్రి @ జాగు గాయత్రి, భర్త: కల్లూరి లోవరాజు, తండ్రి: జాగు కాశి విశ్వనాధం, వయస్సు 25 సం॥లు, హిందూ, గృహిణి, డో.నెం. 3-115, కొత్తపేట, చేబ్రోలు గ్రామం, గొల్లప్రోలు మండలం, పిఠాపురం జె.సి.జె.సి.లిమిట్స్

పై నెంబరు హెచ్.ఎం.ఓ.పి.లో పైన తెలిపిన రెస్పాండెంటు అయిన మీకు ఎన్నిసార్లు కోర్టు వారు నోటీసులు పంపించిననూ బుద్ధిపూర్వకంగా తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నందున ఈ ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా పిటీషనర్ మీపై దాఖలు చేసిన పై నెంబరు గల హెచ్.ఎం.ఓ.పి. పై కోర్టులో **ది.04-01-2023 తేదీన వాయిదా అయి ఉన్నది.** మీకు ఏమైనా అభ్యంతరములు ఉన్న ఎడల ఆ తేదీ ఉదయం గం॥ 10॥30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి ఆక్షేపణలు తెలియజేయవలసిందిగా తెలియజేయడమైనది. లేనిచో మీకు పరోక్షంగా కోర్టు వారు తీర్మానించడమైనది. ఇది శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం జారీ చేయడమైనది.

వాయిదా తేది: 04-01-2023

కీర్తి హరనాథ్‌బాబు
అడ్వకేట్, పిఠాపురం.

In the Court of the IInd Additional Senior Civil Judge : Kakinada.
O.S.No.114/2021

Between:
Chokka Prakash ...Plaintiff
And
Vaddi Nooka Raju ...Defendant

To.
Vaddi Nookaraju, S/o.Kannayya,
Aged 50 Yrs, R/o.Ramanakkapeta,
U.Kothapalli Mandal, E.G. Distict.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు శ్రీకోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను తీసుకొనకుండగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీకోర్టు వారు మీ హాజరు నిమిత్తం ది.20-1-2023 తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం.10-30 ని॥లకు, పైకోర్టు వారి ఎదుట స్వయంగా గాని మీ వకీలు గారి ద్వారా గాని హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని యెడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును. (శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

Gandi Srinu, Advocate,
Kakinada. Cell: 9705735337

In the Court of the IInd Additional Senior Civil Judge : Kakinada.
H.M.O.P.No.243/2022

Between:
Yandamuri Durga Prasad ...Petitioner
And
Smt.Yandamui Ambika ...Respondent

To.
Smt.Yandamuri Ambika,
W/o.Durga Prasad, Hindu, Aged 30 Yrs,
House Wife, R/o.D.No.46-8-14,
Jagannaickpur, Kakinada, E.G.Dist.

పై నెంబరు కేసులో పిటీషనరు రెస్పాండెంట్ అయిన మీపై వివాహము రద్దు చేయమని కోరుతూ పిటీషన్ దాఖలు చేసి యున్నారు. సదరు కేసులో రెస్పాండెంటు అయిన మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినను మీరు తీసుకొనకుండగా కాలయాపన చేయు చున్నారు. కావున శ్రీకోర్టు వారు మీ హాజరు నిమిత్తం ది.19-1-2023 తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం.10-30 ని॥లకు, పైకోర్టు వారి ఎదుట స్వయంగా గాని మీ వకీలు గారి ద్వారా గాని హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని యెడల పైకేసు మీ పరోక్షమున తీర్మా నించబడును. (శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

Gandi Srinu, Advocate,
Kakinada. Cell: 9705735337